క్లుప్తంగా

అడవుల సంరక్షణ అందరి బాధ్యత



మాట్లాడుతున్న అటవీ శాఖ అధికారులు

రుద్రవరం: అడవులు, వన్యప్రాణుల సంరక్షణ అందరి బాధ్యత అని సబ్ డీఎఫ్ఓ శ్రీనివాసరెడ్డి,రుద్రవరం రేంజి అధికారి శ్రీపతి నాయుడు పేర్కొన్నారు. స్థానిక అటవీ కార్యాలయంలో గురువారం వారు మాట్లాడుతూ శ్రీశైలం రిజర్వు ఫారెస్టు నుంచి తిరుపతి శేషాచలం అడవుల వరకు ప్రభుత్వం గ్రీన్ కారిడార్‌గా ప్రకటించిందన్నారు.నల్లమల అటవీ ప్రాంతంలో ఇప్పుడిప్పుడే పెద్ద పులుల సంఖ్య పెరుగుతోందని, నవంబర్,డిసెంబర్ నెలల్లో పెద్దపులులు జత కలిసే సమయమని కావున వాటికి అంతరాయం కలిగించొద్దని చెప్పారు. రుద్రవరం,చెలిమ రేంజిలో వెదురు వేలాల ప్రక్రియ ఆలస్యమైందని, త్వరలో వేలాలు సాగించేలా అనుమతులు వచ్చే అవకాశముందని పేర్కొన్నారు.

స్టాంప్ వెండర్లను కొనసాగించాలి

నంద్యాల(న్యూటౌన్): స్టాంప్ వెండర్ వ్యవస్థను కొనసాగించి ప్రైమ్ 2.0 వ్యవస్థను రద్దు చేయాలని సీపీఎం పట్టణ కార్యదర్శి పుల్లా నరసింహులు, కేఎండీ గౌస్ కోరారు. గురువారం పట్టణంలో చేపట్టిన దీక్షలకు సీపీఎం తరఫున మద్దతు తెలిపారు. వారు మాట్లాడుతూ స్టాంప్ రైటర్లు, వెండర్లు వారి వ్యవస్థను నమ్ముకొని జీవనం గడుపుతున్నారన్నారు. నూతన జీవోను పూర్తిగా రద్దు చేసి, పాత విధానాన్ని కొనసాగించాలని విజ్ఞప్తి చేశారు. వెంకటలింగం, లక్ష్మణ్ పాల్గొన్నారు.

విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు



బాలుర ఉన్నత పాఠశాలలో డిజిటల్ స్క్రీన్‌పై బోధనను పరిశీలిస్తున్న మహబూబ్‌బేగ్

చాగలమర్రి: విధి నిర్వహణలో ఉపాధ్యాయులు నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని నంద్యాల డివిజన్ డిప్యూటీ ఈఓ మహబూబ్‌బేగ్ తెలిపారు. స్థానికజిల్లా పరిషత్ బాలుర, బాలికల ఉన్నత పాఠశాలలు, పెద్ద బోధనం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆయన ఉపాధ్యాయులు, విద్యార్థుల హాజరు, పలు రికార్డులను పరిశీలించారు. అలాగే ఆయా పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని రుచి చూశారు. బోధన, పుస్తకాల సరఫరా, విద్యార్థుల సామర్థ్యాన్ని తెలుసుకుని సంతృప్తి వ్యక్తం చేశారు.ఏఎస్ఓ దస్తగిరి, ఎంఈఓ న్యామతుల్లా,హెచ్ఎంలు మహబూబ్‌బాషా, విజయలక్ష్మి, కాత్యాయిని, సీఆర్‌పీలు కొండయ్య, అమీర్‌ఖాన్ ఉన్నారు.

విద్యార్థినులకు అభినందన



విద్యార్థులను అభినందిస్తున్న రాష్ట్ర మార్క్‌ఫెడ్ చైర్మన్ పీపీ నాగిరెడ్డి

గోస్పాడు: ఇటీవల నంద్యాలలోని ఎస్పీజీ హైస్కూల్‌లో జరిగిన 67వ రాష్ట్రస్థాయి అండర్-17 బాలబాలికల ఫెన్సింగ్ పోటీల్లో సాబర్ టీం విభాగంలో దివ్యశ్రీ గోల్డ్ మెడల్ సాధించి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారని హెచ్‌ఎం నాగలక్ష్మి గురువారం తెలిపారు. అలాగే అండర్-17 బాలుర విభాగంలో ఈపీ టీం విభాగంలో వెంకట అంజి కుమార్ గోల్డ్‌మెడల్ సాధించాడు. సాబర్ టీం విభాగంలో లక్ష్మీనరసింహ గోల్డ్ మెడల్ సాధించారు. వచ్చే నెల 16 నుంచి 19వ తేదీ వరకు మహారాష్ట్రలోని ఉద్గీర్‌లో జరిగే జాతీయ స్థాయి పోటీల్లో వీరు పాల్గొంటారని చెప్పారు. అనంతరం విద్యార్థులు, పీడీ విశ్వనాథ్‌ను రాష్ట్ర మార్క్‌ఫెడ్ చైర్మన్ పీపీనాగిరెడ్డి ఆధ్వర్యంలో అభినందించారు.

భక్తిశ్రద్ధలతో జగజ్జననీ దీక్ష విరమణ



పట్టణంలో ఊరేగింపు నిర్వహిస్తున్న జగజ్జననీ మాలధారులు

నంద్యాల(వ్యవసాయం): శ్రీజగజ్జననీ మండల దీక్ష విరమణ కార్యక్రమం గురువారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. 41రోజుల పాటు నియమనిష్టలతో దీక్ష కొనసాగించిన మాలధారులు ముందుగా జగజ్జననీ బంధంతో పట్టణంలో ఊరేగింపుగా శ్రీచక్రనగర ప్రదక్షిణ నిర్వహించారు. అనంతరం జగజ్జననీ ఆలయంలో నిర్వహిస్తున్న కండీ యాగంలో పాల్గొని హోమగుండంలో జగజ్జననీ మాతకు బంధం సమర్పించారు.



నంద్యాలలోని 14వ వార్డులో డిజిటల్ బోర్డును ఆవిష్కరిస్తున్న నాయకులు, అధికారులు



డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరిస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు



మద్దూరులో డిస్‌ప్లే బోర్డును ప్రదర్శిస్తున్న అధికారులు, నాయకులు



ఆళ్లగడ్డలో సంక్షేమ పథకాల బోర్డు ఆవిష్కరిస్తున్న దృశ్యం

ప్రభుత్వం చేస్తున్న మంచిని వివరిస్తున్నాం

నంద్యాల(సిటీ): వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం చేస్తున్న మంచిని ప్రజలకు వివరిస్తున్నామని 14వ వార్డు వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జ్ సోమశేఖర్‌రెడ్డి అన్నారు. గురువారం స్థానిక సరస్వతి నగర్‌లో వార్డుకు పోదాం కార్యక్రమాన్ని మున్సిపల్ కమిషనర్ రవిచంద్రారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. వార్డు పరిధిలో నాలుగున్నరేళ్లలో జరిగిన అభివృద్ధికి సంబంధించిన డిజిటల్ బోర్డును ఆవిష్కరించారు. మొత్తం రూ.22.39కోట్లతో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించామని చెప్పారు. అసిస్టెంట్ కమిషనర్ వెంకటదాసు, మెప్మా కమ్యూనిటీ ఆర్గనైజర్ శిరీష పాల్గొన్నారు.

గోస్పాడు: యాళ్లూరు గ్రామ ప్రజలకు వివిధ సంక్షేమ పథకాల ద్వారా రూ.48.15 కోట్ల ప్రయోజనం చేకూరిందని ఈఓఆర్‌డీ అనసూయ తెలిపారు. పల్లెకు పోదాం కార్యక్రమంలో భాగంగా వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని గురువారం గ్రామంలో నిర్వహించారు. సర్పంచ్ రత్నమ్మ, ఉప సర్పంచ్ బెక్కెం నాగేశ్వరరెడ్డి, ఎంపీటీసీలు భారతి, కల్యాణి పాల్గొన్నారు.

చాగలమర్రి: మండలంలోని మద్దూరు గ్రామ సచివాలయం వద్ద గురువారం పల్లెకు పోదాం కార్యక్రమం చేపట్టారు. ఎంపీడీఓ మహబూబ్‌దౌలా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో జేసీఎస్ జిల్లా కో-ఆర్డినేటర్ షేక్ బాబులాల్, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు జి.కుమార్‌రెడ్డి, ఎంపీపీ వీరభద్రుడు, ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. గ్రామస్తులకు రూ.20 కోట్లతో సంక్షేమం, అభివృద్ధిపనులు చేపట్టిన డిస్‌ప్లే బోర్డును ప్రదర్శించి, పార్టీ జెండాను ఆవిష్కరించారు. జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు గణేష్‌రెడ్డి, సింగిల్ విండో అధ్యక్షుడు దస్తగిరి, జేసీఎస్ మండల అధ్యక్షుడు వెంకట్రామిరెడ్డి, సర్పంచ్ బంగారు షరీఫ్, నాయకులు మహబుబ్ షరీఫ్, సుదర్శన్‌రెడ్డి, శ్రీనివాసులు, రంగయ్య పాల్గొన్నారు.



పార్టీ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న దృశ్యం

శిరివెళ్ల: రాష్ట్రానికి జగనన్నను మళ్లీ సీఎంగా చేసుకుందామని వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు ఇందూరి ప్రతాపరెడ్డి పిలుపునిచ్చారు. గురువారం జీనేపల్లెలో పల్లెకు పోదాం కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ ప్రధాన వీధిలో పార్టీ పతాన్ని ఆవిష్కరించారు. అంతకు ముందు సచివాలయంలో సంక్షేమ పథకాల సూచిక బోర్డును, బ్రోచర్‌ను ఆవిష్కరణ జరిగింది. నాలుగున్నరేళ్లలో గ్రామంలో పథకాలకు రూ.16 కోట్లు, అభివృద్ధికి మరో రూ. 6 కోట్లను ప్రభుత్వం వెచ్చించిందని ఎంపీడీఓ సుబ్రహ్మణ్యం వివరించారు. రూ. 6 కోట్లతో గ్రామానికి తారు రోడ్డు వేశామన్నారు. సర్పంచులు రఘునాథరెడ్డి, తలారి సుబ్బలక్ష్మమ్మ,శివారెడ్డి, వైఎస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు బీ.అబ్దుల్ సలాం, సచివాలయ కన్వీనర్లు శివలింగయ్య, మాధవి, సుబ్బరాయుడు, నాయకులు లాయర్ బాబు, రాంపుల్లయ్య, ఉశేనిరెడ్డి, రాధాకృష్ణ, రంగస్వామి, సుబ్బుడు, లోకేశ్వరావు పాల్గొన్నారు.



నర్సాపురంలో పథకాల లబ్ధిని మహిళలకు వివరిస్తున్న నాయకులు

ఆళ్లగడ్డ: రాష్ట్రానికి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా మళ్లీ ఎందుకు కావాలంటే.. దేశంలోనే ఆయనలా సంక్షేమం, అభివృద్ధి చేసినవారు లేరని విజయ డెయిరీ చైర్మన్ ఎస్వీ జగన్‌మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని 9వ సచివాలయం వద్ద వార్డుకు పోదాం కార్యక్రమం నిర్వహించి సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించారు. వైఎస్సార్‌సీపీ పట్టణ కన్వీనర్ నరసింహారెడ్డి అధ్యక్షతన పార్టీ జెండా ఆవిష్కరించారు. మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ మరియమ్మ, కౌన్సిలర్ సుధామణి, రమేష్‌గౌడ్, రాజశేఖర్‌రెడ్డి, నజీర్ ఉన్నారు .

రుద్రవరం: రాబోయే ఎన్నికల్లో ముఖ్యమంత్రిగా జగనన్ననే మళ్లీ గెలిపించుకుందామని వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు ప్రసాదరెడ్డి, కన్వీనర్ నాగేష్ ప్రజలను కోరారు. గురువారం మండలంలోని నర్సాపురంలో నోడల్ అధికారి శ్రీనివాసశర్మ వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులతో కలిసి పల్లెకు పోదాం కార్యక్రమం నిర్వహించారు. నాయకులు ముందుగా పార్టీ జెండాను ఆవిష్కరించారు.



సుద్దలమల్లలో డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరిస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు

ఉయ్యాలవాడ : సచివాలయ వ్యవస్థ ద్వారా గ్రామాల రూపురేఖలను మార్చిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందని జెడ్పీటీసీ సభ్యురాలు కసాని పుణ్యలక్ష్మిదేవి, ఎంపీపీ బుడ్డా భాగ్యమ్మ, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు బుడ్డా చంద్రమోహన్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం మండలంలోని సుద్దమల్ల గ్రామ సచివాలయంలో పల్లెకు పోదాం కార్యక్రమం నిర్వహించి డిస్‌ప్లే బోర్డును సర్పంచ్‌లు పల్లె రామమద్దిలేటిరెడ్డి, గురుప్రసాద్‌రెడ్డి, హసానమ్మలతో కలిసి అధికారులు ఆవిష్కరించారు. ఈఓపీఆర్‌డి వెంకటేశ్వర్లు, పల్లె శివశంకర్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి గోపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

ఘనంగా కలశ స్థాపన



శిఖరంపై కలశాన్ని ప్రతిష్ఠిస్తున్న దృశ్యం

శిరివెళ్ల: మహదేవపురంలో గురవారం శ్రీ కన్యకా పరమేశ్వరి ఆలయ శిఖర కలశ స్థాపన ఘనంగా జరిగింది. ఆర్యవైశ్య మహాసభ ప్రథమ అధ్యక్షుడు జయంతి వెంకటేశ్వర్లు, వాసవీ క్లబ్ ఇంటర్నేషనల్ మల్టిపుల్ డైరెక్టర్ గుండా సుప్రజ అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు శేగు ఈశ్వరయ్య, ఉపాధ్యక్షుడు ఆత్మకూరి నాగేశ్వరరావు, కార్యదర్శి ఆకుతోట శ్రీనివాసులు పాల్గొన్నారు.

బాలలను పనిలో పెట్టుకోవద్దు



హోటల్‌లో తనిఖీ చేస్తున్న టాస్క్‌ఫోర్స్ అధికారులు

ఆళ్లగడ్డ: బాలలను పనిలో పెట్టుకుంటే కఠిన చర్యలు తప్పవని సహాయ కార్మిక అధికారి మురళీ హెచ్చరించారు. బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా టాస్క్ ఫోర్స్ కమిటీ సభ్యులు గురువారం పట్టణంలోని పలు హోటల్లు, దుకాణాల్లో ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. వారు మాట్లాడుతూ 18 సంవత్సరాల లోపు బాలలను పనిలో పెట్టుకుంటే యజమానులకు ఆరు నెలల నుంచి ఏడాది జైలు, రూ 20 వేల వరకు జరిమానా విధించే అవకాశం ఉందన్నారు. ఎంఈఓ శోభావివేకవతి ఉన్నారు.

టీడీపీకి ప్రజలే సమాధానం చెబుతారు



పందిర్లపల్లెలో పథకాల గురించి మహిళకు వివరిస్తున్న ఎమ్మెల్యే గంగుల

రుద్రవరం: గత ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలకు బాండ్‌లు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తరువాత వాటికి మంగళం పలికిన టీడీపీ ప్రస్తుతం.. ఏదో గ్యారెంటీ అంటూ మోసపూరిత మాటలతో వస్తోందని మీరే వారికి సమాధానం చెప్పాలని ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి ప్రజలను కోరారు. మండలంలోని పందిర్లపల్లె, గోనంపల్లె, అప్పనపల్లె గ్రామాల్లో గురువారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఆయా గ్రామాలకు చేరుకోగానే స్థానికుల నుంచి ఆయనకు ఘన స్వాగతం లభించింది. ఈ సందర్భంగా ఆయన ఆయా గ్రామాల్లోని ఇంటింటికీ పథకాల ద్వారా ప్రభుత్వం చేసిన మేలును, అందించిన సాయాన్ని వివరించి రాబోయే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానికి మద్దతు పలకాలని కోరారు. గతంలో ఏ ప్రభుత్వం చేయలేని విధంగా ప్రతి కుటుంబానికి రూ.లక్ష నుంచి రూ5లక్షల వరకు సాయం అందించి దళారీ వ్యవస్థ లేకుండా నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో సొమ్ము జమ చేసిన ఘనత జగనన్నదే అని వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో టీడీపీ నాయకులు రైతులకు రుణమాఫీ చేస్తామని బాండ్లు ఇచ్చారని, ఆ బాండ్లను తిలోదకాలిచ్చి.. ఇప్పుడు ష్యూరిటీ అంటూ అధికారం కోసం బూటకపు మాటలతో మళ్లీ బయలుదేరారని ఎద్దేవా చేశారు. అలాంటి వారికి మళ్లీ భవిష్యత్ లేకుండా ఓటుతో బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. గతంలో రుద్రవరం నుంచి అప్పనపల్లె,పందిర్ల పల్లె గ్రామాల మీదుగా పెద్ద కంబలూరు, అక్కడి నుంచి మెట్ట వరకు రోడ్డు లేక ప్రజలు ఇబ్బంది పడే వారని ఆ సమస్యను అధికారంలో ఉన్నప్పుడు టీడీపీ నాయకులు ఎందుకు పరిష్కరించలేక పోయారని ప్రశ్నించారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వచ్చాక బీటీ రోడ్డు వేశామని, తమది మాటల ప్రభుత్వం కాదని చేతల ప్రభుత్వమని పేర్కొన్నారు. ఆళ్లగడ్డ వ్యవసాయ మార్కెట్ యార్డు కమిటీ చైర్మన్ గంధం రాఘవరెడ్డి, ఎంపీపీ బాలస్వామి, ఎంపీడీఓ మధుసూదన్ రెడ్డి, ఏఈలు వెంకటరాముడు,ప్రమోద్,రాఘవేంద్రా రెడ్డి, నాయకులు ఎర్రం నర్సిరెడ్డి,చంద్రశేఖర్ రెడ్డి, రమణారెడ్డి,కాంతారెడ్డి,కో ఆప్షన్ సభ్యులు మదార్ సాహెబ్,రవి,బైరి శంకర్,మోహన్,బాలీశ్వర్‌రెడ్డి,హరినారాయణ,బ్రహ్మం,లొడుగు నరసింహుడు ఉన్నారు.

వైఎస్సార్‌సీపీ నాయకులపై దుష్ప్రచారం తగదు

నంద్యాల(సిటీ): రాయపూల్పురం గ్రామ పరిధిలోని గణేష్ నగర్ హౌసింగ్ ప్లాట్లను వైఎస్సార్‌సీపీ నాయకులు ఆక్రమించారనడంలో వాస్తవం లేదని కుబేరా ఎస్టేట్ ట్రేడర్స్ తరుపున నంద్యాలకు చెందిన నెరవాటి సత్యనారాయణ తెలిపారు. ప్లాట్ల యజమానులకు న్యాయం చేయడం కోసమే తాము చర్యలు చేపట్టామని, నంద్యాల పట్టణం కుబేరా ఎస్టేట్ ట్రేడర్స్ తరఫున నంద్యాలకు చెందిన నెరవాటి సత్యనారాయణ, దేశాయి రామారావు వారసుల నుంచి 1986లో 11.36 ఎకరాలను స్థలాన్ని విక్రయించి గణేష్ నగర్ ఏర్పాటు చేసి 280 మందికి ప్లాట్లను అమ్మి వారికి రిజిస్టర్ చేయించామని చెప్పారు. అయితే ఈ స్థలాన్ని ఆక్రమిస్తున్నారని ప్రసాద్ రెడ్డి, రామకృష్ణ అధికార పార్టీ నాయకులపై ఆరోపణలు చేయడంతో గురువారం పట్టణంలో నెరవాటి సత్యనారాయణ, కుబేర ఎస్టేట్‌కు చెందిన సభ్యులు విలేకరుల సమావేశం నిర్వహించి వివరాలు వెల్లడించారు. వారు మాట్లాడుతూ టీడీపీ నాయకులు ఏవీ సుబ్బారెడ్డి, ప్రసాదరెడ్డి తమపై అసత్యపు ఆరోపణలు చేయడంమే కాకుండా అధికార పార్టీ నాయకులు, ఎమ్మెల్యే ప్రమేయం ఉందని రాజకీయం చేయడం సరికాదన్నారు. మున్సిపల్ వైస్ చైర్మన గంగిశెట్టి శ్రీధర్, దాల్‌మిల్ అమీర్, మధు, బైసాని రమేష్, నెరవాటి వినోద్ కుమార్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న నెరవాటి సత్యనారాయణ

ఓటర్ల జాబితాపై తప్పుడు ఫిర్యాదులు ఇస్తే చర్యలు

నంద్యాల: ఓటర్ల జాబితాలో ఓటర్ల నమోదు, తొలగింపు, సవరణలకు సంబంధించి ఫార్మ్-6, 7, 8 దరఖాస్తుల విషయమై తప్పుడు ఫిర్యాదులు ఇస్తే సంబంధిత వ్యక్తులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ మనజీర్ జిలానీ శామూన్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమం చేపట్టామని, ఇందుకు సంబంధించి క్లెయిమ్ అండ్ అబ్జెక్షన్లలో తప్పుడు ఫిర్యాదులు ఇస్తే సంబంధిత వ్యక్తులకు సంవత్సరం పాటు జైలు శిక్ష లేదా జైలు శిక్షతో పాటు జరిమానా కూడా విధించవచ్చని పేర్కొన్నారు.

అలసత్వం వీడాలి

నంద్యాల(సిటీ): పట్టణంలోని వార్డు సచివాలయాల సిబ్బంది విధి నిర్వహణలో అలసత్వం వీడాలని మున్సిపల్ కమిషనర్ రవిచంద్రారెడ్డి తెలిపారు. గురువారం సాయంత్రం స్థానిక కార్యాలయంలో సచివాలయ శానిటరీ సెక్రటరీలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ క్లాప్ యూజర్ ఫీ, శానిటేషన్ పనులలో నిర్లక్ష్యం తగదన్నారు. రోజూ వార్డుల పరిధిలో శానిటేషన్ సిబ్బందితో పనులు చేయించాలని చెప్పారు. ట్రేడ్ లైసెన్స్‌లు, డ్రైడే ఫ్రైడేను సమంజసంగా నిర్వహించాలన్నారు. అసిస్టెంట్ కమిషనర్ వెంకటదాసు, మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ అంకిరెడ్డి, శానిటరీ సూపర్‌వైజర్ లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.



ప్రకృతి ప్రేమికులను ఆకట్టుకునే ఈ చిత్రం చేయి తిరిగిన చిత్రకారుడి కుంచె నుంచి జాలువారింది కాదు సుమా.. అది క్రిష్టిపాడు సమీపంలోని కుందూ నది తీరం..గురువారం సాయంత్రం ఒక్కసారిగా ఆకాశం మేఘావృతమై వర్షపు జల్లులు కురిశాయి. ఆ వెంటనే సూర్యుడు అస్తమించే సమయం రానే వచ్చింది.. నల్లటి మేఘాలను చీల్చుకుంటూ భానుడు పసిడి కాంతులను వెదజల్లడంతో వినీలాకాశంలో ఈ అద్భుతం ఆవిష్కృతమైంది. - దొర్నిపాడు

మహిళపై దాడి.. కేసు నమోదు

దొర్నిపాడు: మండలంలోని గుండుపాపల గ్రామంలో ఓ మహిళపై నలుగురు వ్యక్తులు దాడికి పాల్పడిన ఘటన గురువారం చోటుచేసుకుంది. ఎస్‌ఐ తిరుపాల్ తెలిపిన వివరాల మేరకు..గ్రామానికి చెందిన సాలమ్మ ఇంటి వద్ద చోటు చేసుకున్న ఘర్షణలో సమాధానమ్మ, ఏబు, మార్తమ్మ, చిట్టి కలిసి దుర్భాషలాడుతూ దాడి చేశారు. బాధితురాలి ఫిర్యాది మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ చెప్పారు.

హ్యాండ్ బ్యాగ్ అప్పగింత

నంద్యాలటౌన్: స్థానిక ఆర్టీసీ బస్టాండ్‌లో ఓ ప్రయాణికురాలు మరచిపోయిన హ్యాండ్ బ్యాగును డిపో మేనేజర్ గంగాధర్ గురువారం ఆమెకు అప్పగించారు. హైదరాబాద్ నుంచి నంద్యాలకు ఆర్టీసీ బస్సులో వచ్చిన రాయపాటి వైష్ణవి బస్సు దిగిన తర్వాత తన లగేజీని తీసుకునే క్రమంలో బంగారు ఆభరణాలు ఉన్న హ్యాండ్ బ్యాగును పక్కనే ఉన్న బైక్‌పై పెట్టి మరచిపోయి వెళ్ళిపోయింది. ఆ బ్యాగ్‌ను గుర్తించిన తోటి ప్రయాణికులు ఆన్ డ్యూటీ కానిస్టేబుల్ నాగరాజుకు అందజేశారు. అయితే తాను మరిచిపోయిన బ్యాగ్ వివరాలతో వైష్ణవి డిపో మేనేజర్ గంగాధర్‌ను సంప్రదించింది. దీంతో ఆన్ డ్యూటీ హెడ్ కానిస్టేబుల్ తిమ్మయ్యతో కలిసి బ్యాగును పంచనామా వేసి అందులో ఉన్న వస్తువులను సరిచూసి ఆమెకు అందజేశారు. బ్యాగులో రూ.3లక్షల విలువైన బంగారు గాజులు, కమ్మలు, నల్లపూసల దండ ఉన్నాయని, తనకు అందజేసినందుకు ఆర్టీసీ, పోలీసు అధికారులకు కృతజ్ఞతలు తెలియజేసింది.



ప్రయాణికురాలికి బ్యాగు అందజేస్తున్న డిపో మేనేజర్ గంగాధర్

ఎరువుల అమ్మకాల నిలిపివేత

చాగలమర్రి: మండలంలోని ముత్యాలపాడు గ్రామంలోనున్న శ్రీలక్ష్మీనరసింహ ఫెర్టిలైజర్స్, శ్రీదుర్గా సరస్వతీ ట్రేడర్స్ దుకాణాల్లో ఏఓ రంగనేతాజి గురువారం తనిఖీలు నిర్వహించారు. ఎరువుల నిల్వ రిజిస్టర్లు, బిల్లు పుస్తకాలును పరిశీలించారు. శ్రీలక్ష్మీనరసింహ ఎరువుల దుకాణంలో రికార్డులు సరిగా లేని కారణంగా రూ.2లక్షల విలువైన ఎరువుల అమ్మకాలను 21 రోజుల పాటు నిలిపివేస్తూ ఆదేశాలు జారీ చేశారు.

రాష్ట్రాభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం



ప్రభుత్వ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే శిల్పా రవి

నంద్యాల(అర్బన్): రాష్ట్రాభివృద్ధే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం సాయంత్రం మండలంలోని భీమవరం గ్రామంలో గడప గడపకు మనప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ సంక్షేమ పథకాల బుక్‌లెట్లను అందజేశారు. ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేశారని, పేదల అభివృద్ధికి పారదర్శక పాలన సాగిస్తున్నా జగనన్నను మరోమారు ఆశీర్వదించాలని కోరారు. టీడీపీకి ఓటు వేయమని ఎవరైనా మీ ఇంటికి వస్తే అధికారంలో ఉన్నప్పుడు ఏం చేశారో చెప్పాలంటూ నిలదీయాలని పిలుపునిచ్చారు. చంద్రబాబు హయాంలో దేశంలో 17వ స్థానంలో ఉన్న విద్యావ్యవస్థ జగనన్న పాలనలో మూడవ స్థానానికి చేరిందన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ గోకుల్ కృష్ణారెడ్డి, ఎంపీపీ ప్రభాకర్, ఎంపీటీసీ రఘురామరెడ్డి, పోలూరు సహకార సొసైటీ చైర్మన్ చంద్రశేఖర్‌రెడ్డి, సర్పంచ్ గోవవరం సుభద్రమ్మ, మార్కెట్‌యార్డు చైర్మన్ మహేశ్వరరెడ్డి, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు సూర్యనారాయణరెడ్డి, ఎంపీడీఓ సుగుణశ్రీ, ఈఓఆర్‌డీ మహిధర్‌రెడ్డి పాల్గొన్నారు.

చెక్కుల పంపిణీ..

నంద్యాల (సిటీ): స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్ నిధులు మంజూరైన పలువురికి ఎమ్మెల్యే శిల్పా రవి గురువారం చెక్కులు అందజేశారు. మొత్తం రూ.3.10లక్షల చెక్కులను పంపిణీ చేశారు.

చాగలమర్రి చేరుకున్న పాదయాత్ర



పాదయాత్ర చేపట్టిన వారికి స్వాగతం పలుకుతున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

చాగలమర్రి: వచ్చే ఎన్నికల్లో రాష్ట్రంలోని అన్ని స్థానాల్లో వైఎస్సార్‌సీపీ గెలుపొందాలని రాష్ట్ర ఎస్సీ కమిషన్ మాజీ సభ్యుడు, గుంటూరు జిల్లా మంగళగిరికి చెందిన కె.బసవరాజు చేపట్టిన పాదయాత్ర గురువారం చాగలమర్రి చేరుకుంది. ఈ నెల 17వ తేదీ నుంచి వైఎస్సార్‌జిల్లా ఇడుపులపాయ నుంచి ఇచ్ఛాపురం వరకు యాత్ర ప్రారంభించినట్లు ఆయన తెలిపారు. ఐదుగురు సభ్యులతో కూడిన బృందం మండల కేంద్రానికి చేరుకోగా, స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులు వారికి స్వాగతం పలికారు. యాత్రలో పరిశుద్ధరావు, సురేష్, విజయ్, భరత్, ఇసాక్ సభ్యులుగా ఉన్నారు. ప్రచార కార్యదర్శి పెయింటర్ రఫీ, ముల్లా ఇబ్రహీం, గౌస్ తదితరులున్నారు.


నేటి నుంచి 'పల్లెకు పోదాం'

రుద్రవరం: మండలంలో శుక్రవారం నుంచి రెండో విడత పల్లెకు పోదాం కార్యక్రమం మొదలవుతుందని ఎంపీడీఓ మధుసూదన్‌రెడ్డి గురువారం తెలిపారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 24 నుంచి డిసెంబర్ 5వ తేదీ వరకు గ్రామ సచివాలయాల పరిధిలో పల్లెకు పోదాం కార్యక్రమం ఉంటుందని, ఇందులో ప్రజాప్రతినిధులు,సచివాలయ ఉద్యోగులు,వలంటీర్లు పాల్గొనాలని కోరారు. 24న పెద్దకంబలూరు, 28న పేరూరు, 29న ఆర్.నాగుల వరం, 30న శ్రీరంగాపురం, డిసెంబర్ 1న ఎల్లావత్తుల, 4న ఎర్రగుడిదిన్నె, 5నచిత్రేనిపల్లె గ్రామాల్లో గ్రామ సభలు ఉంటాయని వివరించారు.

దొర్నిపాడు: మండలంలోని కొండాపురం గ్రామంలో శుక్రవారం పల్లెకు పోదాం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ సుబ్బారెడ్డి గురువారం తెలిపారు. ప్రభుత్వం నాలుగున్నరేళ్లలో గ్రామంలో చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలకు సంబంధించిన ఫ్లెక్సీని ప్రజాప్రతినిధుల సమక్షంలో ఆవిష్కరిస్తామన్నారు. ప్రజాప్రతినిధులు, వలంటీర్లు, సచివాలయ ఉద్యోగులు హాజరు కావాలని కోరారు.

అభయాంజనేయస్వామికి ప్రత్యేక పూజలు

ఉయ్యాలవాడ : మండలంలోని ఆర్.జంబులదిన్నె గ్రామంలో శ్రీ అభయాంజనేయస్వామికి కార్తీక మాసం ఏకాదశిని పురస్కరించుకుని గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి వారికి సుప్రభాత సేవ, పంచామృతాభిషేకాలు, క్షీరాభిషేకం, ఆకుపూజ, సింధూర అభిషేకం నిర్వహించారు. గ్రామానికి చెందిన నలమారి శివమ్మ అభయాంజేయాస్వామి, శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి ఆలయాలకు 4 కంచు ప్రమిదలను విరాళంగా అందజేశారని అర్చకులు లక్ష్మణ స్వామి తెలిపారు.



ప్రత్యేక అలంకరణలో అభయాంజనేయస్వామి

జయప్రదం చేయండి

నంద్యాల(న్యూటౌన్): అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించి వేతనాలు పెంచాలని కోరుతూ డిసెంబర్ 8న జరిగే సమ్మెను జయప్రదం చేయాలని సీఐటీయూ కార్యాలయంలో గురువారం రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సీఐటీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు నాగరాజు, ఏసురత్నం, ఏఐటీయూసీ రాష్ట్ర నాయకులు రమేష్, శ్రీనివాసులు మాట్లాడారు. శోభారాణి, చౌడప్ప, నిర్మలమ్మ, మద్దులు, శ్రీనివాసులు, బాలవెంకట్ పాల్గొన్నారు.

డాక్యుమెంట్స్ (పాసుపోర్టు) పోయినవి

18.11.2023వ తేదీన నంద్యాల పార్కు రోడ్ నుండి MRO ఆఫీస్‌కు వెలుచున్న సమయంలో డాక్యుమెంట్స్ నెం:P4335653 గల పాసుపోర్టు డాక్యుమెంట్స్ నంద్యాల MRO ఆఫీసు సమీపములో పోయినవి. దొరికిన వారు ఈ క్రింద నంబరుకు తెలియచేయగలరు.

వి.షణ్ముఖ తేజ, నంద్యాల. సెల్: 8125753520, 9848223379